PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 90 | 16 గురువారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



## కరువుతో రాష్ట్రం అల్లాడితే జగన్‌కు ఆనందం

- రాక్షస మనస్తత్వం ఉన్న ద నాయకుడు జగన్
- చంద్రబాబు ముందుచూపుతో పట్టిసీమ ద్వారా కృష్ణాకు నీరు
- ఎపి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

...మిగతా 2 లో...



## రోజుకు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం

- వాతావరణ సవాళ్లను సమర్థంగా ఎదుర్కుంటున్నాం
- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను సీఎం గాడిన పెడుతున్నారు
- వరుసగా రెండో ఏడాది ట్రూ డౌన్ అమలు చేయబోతున్నాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, జులై 15 ప్రజా సీమ :**

దేశంలో ట్రూ-అప్ విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, ట్రూ-డౌన్ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా మూడో ఏడాదిలోకి అడుగుపెట్టామని, ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలో వాతావరణ హెచ్చుతగ్గుల కారణంగా రోజుకు సుమారు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవుతున్నప్పటికీ, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడు తోందన్నారు. బలమైన గాలుల కారణంగా విద్యుత్ లైన్లకు తాత్కాలిక అంతరాయాలు ఏర్పడుతున్నా, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరిస్తున్నారని తెలిపారు.

## కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద



# జలహారతి...

- మార్చి 2027 నాటికి పోలవరం జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు
- నదుల అనుసంధానంతోనే కరువు నివారణ
- పెన్నా- వంశధార నదుల అనుసంధానం లక్ష్యం
- పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం
- కెఎల్ రావు దార్శనికత వల్లనే అనేక ప్రాజెక్టుల నిర్మాణం
- గెంగా-కావేరి నదుల అనుసంధానం చేస్తే తిరుగుండదు



**విజయవాడ,జూలై15 ప్రజా సీమ**

నదుల అనుసంధానం పూర్తి చేస్తే.. రాష్ట్రానికి కరవు ఉండదని స్పష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారు. పెన్నా-వంశధార నదుల అనుసంధానం చేయాలనేది లక్ష్యమని పేర్కొన్నారు. . వచ్చే మూడేళ్లలో రూ.35వేల కోట్లు ఖర్చు చేసి.. 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. గంగా-కావేరి నదుల అనుసంధానం చేయగలిగితే దేశానికి తిరుగుండదన్నారు. రెండేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ...మిగతా 2 లో...



## ఆయుష్ వైద్యానికి హబ్ గా ఆంధ్రప్రదేశ్

- ఆయుర్వేద, యునాని, నేచురోపతి కళాశాలలు,
- ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులతో ప్రాచీన వైద్యానికి పునర్ వైభవం
- 1500 ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ పనులు
- మొత్తం రూ. 414 కోట్ల వ్యయనీఔషధ మొక్కల పెంపకానికి ప్రోత్సాహం
- వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

...మిగతా 2 లో...

## అమెరికాలో టైమ్ సవరణ విధానానికి

# చెక్...

## బిల్లును ఆమోదించిన ప్రతినిధుల సభ



**వాషింగ్టన్,జూలై15 ప్రజా సీమ**

ఏటా రెండుసార్లు గడియారాల్లో సమయాన్ని మార్చే విధానానికి స్వస్తి పలికేందుకు అమెరికా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'డేలైట్ సేవింగ్ టైమ్'ను ఏడాది పొడవునా శాశ్వతం చేయడం కోసం ప్రవేశపెట్టిన 'సన్గన్ ప్రొటెక్షన్ యాక్ట్' బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. ...మిగతా 2 లో...



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- నేరాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి,జులై 15 ప్రజా సీమ**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు చాలా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బుధవారం అనకాపల్లి జిల్లాలోని వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్‌లో అభయ కార్యక్రమాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు. ...మిగతా 2 లో...

## తుదిదశకు అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తు

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి నాయుడు



**న్యూఢిల్లీ,జూలై15 ప్రజా సీమ :**

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు తుది దశకు చేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఈ ప్రమాదానికి సంబంధించిన తుది నివేదిక వస్తోందని పేర్కొన్నారు. త్వరగా నివేదిక ఇవ్వడం కంటే.. ప్రమాదం అసలు నిజాన్ని బయటపెట్టడమే తమకు ముఖ్యమని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గతేడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ఇండియా ఏఐ-171 బోయింగ్ విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో పాటు భూమిపై ఉన్న 19 మంది.. ...మిగతా 2 లో...

## భారత్ పెట్టుబడుల్లో 25శాతం మనరాష్ట్రానికే

- త్వరగా అనుమతులు ఇవ్వడం వల్ల పెట్టుబడులు రాక
- దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ
- రన్ పాల్టీ అంటూ విమర్శలు



**కడప,జులై 15( ప్రజాక్రాంతి):**

రాష్ట్రంలో అనుమతులు త్వరగా ఇవ్వడం వల్లే భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్‌కుం మండలం చిన్నకొమెర్లలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండోప్లాంట్ విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. దాల్మియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పునీత్ దాల్మియాతో కలిసి లోకేశ్ భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

...మిగతా 2 లో...

ప్రజా సీమ

# సంపాదకీయం

## నదుల అనుసంధానమే పరిష్కారం

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు వెనక్కి పోయాయి. ఇప్పట్లో వానలు పడతాయన్న భరోసా లేదు. ఈ క్రమంలో తాగు,సాగునీటి సమస్యలతో పాటు ఆహార పదార్థాల లభ్యతపైనా ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ చర్యలపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయాలపై చర్చించాలి. సాగు,తాగునీటికి శాశ్వత ప్రణాళికలపై చర్చించాలి. కేవలం రాజకీయ ఎజెండాలతో ముందుకు సాగకుండా, వాటిని పక్కన పెట్టి ప్రజల కోసం నేతలు ఆలోచన చేయాలి. నదుల అనుసంధానం ఇందులో ప్రధానమైన సమస్య. మనదేశంలో ఎన్నో జీవనదులు ఉన్నాయి. వీటిని సన్మార్గం పట్టిస్తే దేశంలో కరువు కాటకాలకు వీలుండదు. నదులను అనుసంధానించడం, జలరక్షణను జాతీయ విధానంగా తీసుకోవడం తక్షణావసరంగా గుర్తించాలి. రాష్ట్రాల మధ్య తగవులు తీరాలంటే ఇదే మంచి పద్దతి. నదుల్లో నీరు సముద్రంలోకి వృధాగా పోకుండా మళ్లింపు చర్యలు తీసుకోవాలి. దీనికి నదుల అనుసందానం చేయాలి. అలాగే నీటి సంరక్షణను కేంద్రం ఆధీనంలోకి తీసుకుని ఆయా రాష్ట్రాల అవసరాలను నెరవేర్చగలగాలి. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్ దీనిపై ఎన్నిరోజులైనా చర్చించాలి. అలాగే సమగ్ర ప్రణాళికలు సిద్దం చేయాలి. ఎన్నివేల కోట్లు అయినా నిధులు కేటాయించాలి. అప్పుడే దేశం ఎల్‌నినో లాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకుంటుంది. ఎల్‌నినో ప్రభావాన్ని మనం ఆపలేం కనుక, దాని వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళిక, శాస్త్రీయ దృష్టి, సమర్థమైన ప్రభుత్వ విధానాలు, రైతులకు సకాలంలో మద్దతు అత్యవసరం. లేకపోతే వాతావరణ సంక్షోభం కేవలం వ్యవసాయాన్నే కాదు.. దేశ ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, కోట్లాది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారతదేశంలో దాదాపు 60 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, పత్తి వంటి పంటలు ఎక్కువగా వర్షాధార ప్రాంతాల్లోనే సాగవుతాయి. వర్షాలు తగ్గితే దిగుబడులు పడిపోతాయి. రైతుల ఆదాయం తగ్గుతుంది. అప్పులు పెరుగుతాయి. చివరకు దేశ ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. అందుకే వాతావరణ మార్పు అనేది కేవలం ప్రకృతి సమస్య కాదు.. అది ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతకు సంబంధించిన పెద్ద సవాల్‌గా గుర్తించాలి. ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం తీవ్ర వాతావరణ వైపరీత్యాలను వరుసగా చూస్తోంది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు కొద్ది గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్‌లో భారీ వర్షాలు, ఆగస్టు లేదా అక్టోబరులో తీవ్ర పొడి వాతావరణం వంటి అసాధారణ పరిస్థితులు సాధారణమైపోతున్నాయి. పశ్చిమ వాతావరణ కల్లోలాలు, వేడి గాలులు, ఆకస్మిక తుఫాన్లు సంప్రదాయ వాతావరణ చక్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ పరిస్థితుల్లో రైతులు గత అనుభవాల ఆధారంగా పంటలు వేయడం ప్రమాదకరంగా మారుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం రైతులకే పరిమితం కాదు. మార్కెట్లో ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. గోధుమలు, బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. గతంలో గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం దేశీయ అవసరాలను ముందుగా తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడటమే. వాతావరణ మార్పులు ఇప్పుడు భవిష్యత్ ప్రమాదం కాదు.. వర్తమాన వాస్తవం. ఒకప్పుడు ఋతువులు సమయానికి వచ్చేవి. వర్షాలు ఒక క్రమంలో కురిసేవి. రైతులు వాటిని ఆధారంగా చేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రపంచ పరిస్థితులు కూడా భారత్‌కు కొత్త సవాళ్లు విసురు తున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్దాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు కారణంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల ధరలు పెరుగుతున్నాయి. ఇవి వ్యవసాయ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు ఉన్నప్పటికీ, రబీ సీజన్‌కు సరిపోతాయా అనే సందేహాలు ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా పంటలపై తెగుళ్లు పెరిగితే పురుగుమందుల అవసరం కూడా అధికమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మాత్రమే సరిపోవు. రైతులు వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులు మార్చుకోవాలి. మట్టిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం కూడా అత్యంత అవసరం. ఆవుపేడ, కంపోస్ట్, పెరటి ఎరువులు, జీవబొగ్గు వంటి సహజ వనరులను వినియోగించడం ద్వారా నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వర్షాలు ఆలస్యమైనా పంటలకు రక్షణ లభిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పంటల బీమా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులంద రికీ బీమా రక్షణ కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే బహుళ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. దేశ ఆహార భద్రతను కాపాడాలంటే ఉత్పత్తి పెరగడం మాత్రమే కాదు.. నిల్వ సామర్థ్యం కూడా పెరగాలి. ప్రస్తుతం పంట కోత తర్వాత సరైన గిడ్డంగులు లేక లక్షల టన్నుల ధాన్యం వృథా అవుతోంది. ప్రతి గ్రామం లేదా మండల స్థాయిలో ఆధునిక గిడ్డంగులు నిర్మించి, రైతుల భాగస్వామ్యంతో నిర్వహించే విధానాన్ని అమలు చేయాలి. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో ప్రోత్సహిస్తే గ్రామీణ ఉపాధి పెరగడంతో పాటు ఆహార నిల్వ వ్యవస్థ కూడా బలపడుతుంది.వాతావరణ మార్పులు ఇక తాత్కాలిక సమస్య కాదు. రాబోయే దశాబ్దాల్లో ఇవే వ్యవసాయ విధానాలను నిర్ణయించే ప్రధాన అంశంగా మారనున్నాయి. అందువల్ల ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజం కలిసి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి.

# గ్రంథాలయాన్ని బలోపేతం చేస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత మంది రాణించే అవకాశం

వాంకిడి గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం

సీపీఐ వాంకిడి మండల సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్

ప్రజా సీమ



ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించడంతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన వాంకిడి మండలంలో వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నప్పటికీ, వారికి అవసరమైన గ్రంథాలయ వసతులు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని సీపీఐ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ మండల సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వాంకిడి మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ గ్రంథాలయానికి సొంత భవనం లేకపోవడంతో తాత్కాలిక భవనంలోనే నిర్వహిస్తున్నారని తెలిపారు. భవనం ఇరుకుగా ఉండటంతో ఒకేసారి ఎక్కువ మంది విద్యార్థులు కూర్చొని చదివే అవకాశం లేదని, వేసవిలో తీవ్ర ఉక్కపోత, వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, సరిపడా కుర్చీలు, టేబుళ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా సక్రమంగా లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గ్రూప్స్, పోలీస్, ఉపాధ్యాయ నియామకాలు, గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఆరోగ్యశాఖ, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయనున్న నేపథ్యంలో వేలాది మంది నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అయితే గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన ప్రామాణిక పుస్తకాలు, తాజా స్టడీ మెటీరియల్స్, దినపత్రికలు, ఉద్యోగ సమాచార మ్యాగజైన్లు, కరెంట్ అఫైర్స్ పుస్తకాలు, మాక్ టెస్ట్ పేపర్లు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ లైబ్రరీలు లేదా జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వాంకిడి వంటి గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లోని యువతలో చాలామంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా హైదరాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ వంటి పట్టణాలకు వెళ్లి ఖరీదైన పుస్తకాలు కొనుగోలు చేయడం లేదా కోచింగ్ సెంటర్లలో చేరడం సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వ గ్రంథాలయం మాత్రమే వారికి ఆశాకిరణంగా మారుతుందని, కానీ అవసరమైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యమే దెబ్బతింటోందని విమర్శించారు. అందువల్ల వాంకిడి మండల కేంద్రంలో విశాలమైన శాశ్వత ప్రభుత్వ గ్రంథాలయ భవనాన్ని మంజూరు చేసి నిర్మాణాన్ని అత్యవసరంగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయంలో అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన తాజా పుస్తకాలు, దినపత్రికలు, వారపత్రికలు, ఉద్యోగ సమాచార మ్యాగజైన్లు, ఆన్‌లైన్ పరీక్షల కోసం కంప్యూటర్లు, హైస్పీడ్ ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ, ఉచిత వై-ఫై, ప్రత్యేక రీడింగ్ రూమ్, మహిళా విద్యార్థులకు ప్రత్యేక అధ్యయన గది, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ బ్యాకప్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే కేంద్రాలే కాకుండా సమాజంలో విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రాలుగా మారాలని, గ్రామీణ ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాల సాధనలో కీలక పాత్ర పోషించాలని మహేష్ అన్నారు. వాంకిడి మండలంలోని యువత ప్రతిభకు అవకాశాలు కల్పించాలంటే గ్రంథాలయాన్ని ఆధునీకీకరించడం అత్యవసరమని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సమస్యలను పరిశీలించి, వాంకిడి వంటి మారుమూల ప్రాంతాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, వార్కోల్ రాకేష్, పుప్పిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక విద్యార్థులు, నిరుద్యోగ యువత కూడా వాంకిడి గ్రంథాలయానికి శాశ్వత భవనం, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సీపీఐ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్వాగతించారు. గ్రంథాలయాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ యువతకు నాణ్యమైన అధ్యయన వాతావరణం ఏర్పడి ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత మంది రాణించే అవకాశం

## SIRప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన TPCC

పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ రాణాప్రతాప్ సింగ్ రాథోడ్

ప్రజా సీమ

మణుగూరు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన SIR (Special Intensive Revision) ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ రాణాప్రతాప్ సింగ్ రాథోడ్ బుధవారం మణుగూరులో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్లతో కలిసి పట్టణం, మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి ప్రత్యేక ఓటరు నమోదు, పేరు సవరణ, మార్పులు-చేర్పుల ప్రక్రియను పరిశీలించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ BLAలకు ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడం, సవరణ దరఖాస్తులను సక్రమంగా పూర్తి చేయడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, బల్లెం సురేష్, మణుగూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొడుతూరి రవి, కటుకూరి శ్రీనివాస్, కోడి అశోక్ కుమార్, బూత్ ఇన్‌చార్జ్ ఎస్కే అబ్దుల్లా, రామసుబ్రమణ్యం, బూత్ స్థాయి ఏజెంట్లు (BLAలు) మాధురి, బొల్లి నర్సమ్మ,BLAలు తదితరులు పాల్గొన్నారు.



## జోన్ 3లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అగ్రస్థానం

తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో 11 పతకాలతో విశిష్ట ప్రతిభ

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,

ప్రజా సీమ

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు --క్రీడోత్సవంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 11 పతకాలు సాధించి జోన్-3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. కమిషనరేట్ క్రీడాకారులు 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు గెలుచుకుని విశేష ప్రతిభ కనబరిచారు. పతక విజేతలు: పీసీ పి. రాజు 90 కిలోల బాడీ బిల్డింగ్‌లో స్వర్ణ పతకం. ఏఆర్‌పీసీ ఎస్. నరేందర్ 85 కిలోల బాడీ బిల్డింగ్‌లో రజత పతకం. పీసీ ఎం.డి. వహాజుద్దీన్ 80 కిలోల బాడీ బిల్డింగ్‌లో రజత పతకం. ఏఆర్‌పీసీ ఎ. శంకర్ యోగా విభాగంలో స్వర్ణ పతకం. ఏఆర్‌పీసీ వి. సాయి మాధవ్ , ఆర్మ్ రెజ్లింగ్‌లో రజత, 55 కిలోల బాక్సింగ్‌లో కాంస్య పతకం. పీసీ జె. శ్రీనివాస్ 81 కిలోల జూడోలో కాంస్య పతకం. డబ్ల్యూపీసీ ఎ. స్వప్న 65 కిలోల ఆర్మ్ రెజ్లింగ్‌లో రజత పతకం. డబ్ల్యూపీసీ ఎం. అరుణ 77 కిలోల బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ విభాగాల్లో మూడు కాంస్య పతకాలు సాధించారు. జోన్-3 పతకాల పట్టికలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ 11 పతకాలతో తొలి స్థానంలో నిలవగా, సిద్ధిపేట కమిషనరేట్ 5, రాజన్న సిరిసిల్ల 3, కామారెడ్డి 2, మెదక్ 2 పతకాలు సాధించాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పతక విజేతలను అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధనతోనే ఈ విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింత




## తాడిచర్ల డేంజర్ జోన్ లో భూసేకరణ పారదర్శకంగా నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

ప్రజా సీమ

తాడిచర్ల డేంజర్ జోన్‌లో భూ సేకరణ విచారణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుండి డేంజర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్రతి ఇంటిని తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. నిర్వాసితుల విచారణ కోసం ఐదు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టీమ్‌కు నాయబ్ తహసీల్దార్ పర్యవేక్షణ ఉంటుందని, గిర్దావర్, సీనియర్ లేదా జూనియర్ అసిస్టెంట్, పంచాయతి కార్యదర్శి, గ్రామ పాలన అధికారి, జెన్కో ఏఈలు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ఎలాంటి వత్తిళ్లు, పైరవీలు లేకుండా విచారణను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు.డేంజర్ జోన్‌లోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి చెక్‌లిస్ట్ ప్రకారం కుటుంబ వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ప్రతిరోజు పూర్తి చేసిన ఫారాలను కాటారం ఆర్డిఓ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, డిపిఓ శ్రీలత, కాటారం ఆర్డిఓ రవీందర్, విద్యుత్ శాఖ డీఈలు పాపిరెడ్డి, జగదీష్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, మల్హర్ తహసీల్దార్




## బదిలీ పై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం

ప్రజా సీమ .

రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గని నందు ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ రామగుండం-2 ఏరియా ఇంజినీర్ గా బదిలీ పై వెళ్తున్న యం.వి.ఎన్.ఎ.చంద్రశేఖర్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, వివిధ విభాగాల అధిపతులు బుధవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు రాజా రెడ్డి, ఐలయ్య, రవి చరణ్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, పాపయ్య , ఆసిఫ్ యాసిన్, వంశీధర్, ప్రవీణ్, మేఘన తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# పుల్లంపేట మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం -- ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి, ముక్కా వరలక్ష్మమ్మ, మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వత్తలూరు పంచాయతీ మల్లెంవారిపల్లికి చెందిన జబ్బిరెడ్డి రామసుబ్బారెడ్డికి రూ. 6,17,980, వి.వడ్డిపల్లికి చెందిన వంకిర యోగేంద్రకు రూ. 61,714, అన్నాసముద్రం దాసరిపల్లికి చెందిన రాగిపాటి నరసింహులకు రూ. 50,524, బావికాడపల్లికి చెందిన ఓలేటి గోవిందయ్యకు రూ. 46,084, తిప్పాయిపల్లికి చెందిన సల్వ లక్ష్మీదేవికి రూ. 35,000, దేవసముద్రానికి చెందిన గాడి వెంకటసుబ్బారెడ్డికి రూ. 61,714 చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటి వద్దకే వచ్చి చెక్కులు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆరె సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, రజనీకాంత్ రెడ్డి, కరణం రాజానాయుడు, పచ్చాహరి కృష్ణ, ఓలేటి వెంకట్, రెడ్డియ్య నాయుడు, నాగేశ్వరరావు, భీముశేఖర్ రెడ్డి, బూర్సు మల్లేష్, నీలి ఈశ్వరయ్య, అనపాల చంద్ర, జి.కే. సుబ్బారెడ్డి, మణిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మారోతు సురేష్, మురళిరెడ్డి, అంజిరెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన చూపు-మన భవిష్యత్తు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు దృష్టిలోపాలను ముందుగానే గుర్తిస్తే అంధత్వాన్ని నివారించవచ్చు: డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

జాతీయ అంధత్వ మరియు దృష్టిలోపాల నివారణ కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎస్‌బీవీడీ సభ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.వి. జయసూర్యరావు ఆధ్వర్యంలో, రైల్వే కోడూరు కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి. ఓబులేసు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. శేఖర్ పర్యవేక్షణలో, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎస్. అశ్విని చంద్రతో పాటు వైద్య సిబ్బంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. శేఖర్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే దృష్టిలోపాలను గుర్తించడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం "మన చూపు--మన భవిష్యత్తు" అనే లక్ష్యంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపాలను గుర్తించి అవసరమైన సలహాలు, చికిత్స అందించడంతో పాటు అర్హులైన వారికి ఉచిత కళ్లజోడులను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విటమిన్--ఏ సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, క్యారెట్, గుడ్లు, చేపలు, తాజా పండ్లు, కూరగాయలు వంటి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు టీవీ, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేసి కంటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ మహేశ్వరమ్మ, సూపర్వైజర్లు పి. మహేష్, శివగౌరి, హెల్త్ అసిస్టెంట్లు కె.వి. సుబ్బారెడ్డి, నీలిమ, లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ముద్రగడ పద్మనాభ గారి మృతి వైయస్సార్సీపి పార్టీకి మరియు కాపు సమాజానికి తీరని లోటు

## వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మడగలం శ్రీనివాసులు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్ :**



సామాజిక,రాజకీయ, ఆర్థిక, విద్య తదితర రంగాలలో కాపు జాతి వెనుకబడి ఉందని తన కాపు జాతి అన్ని రంగాలలో అభివృద్ధి చెందిముందుండాలని, నీతిగా నిజాయితీగా నిబద్ధత తో ఆ సమాజం కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు ముద్రగడ గారు. ఆయన నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం. అలాగే ఆయన నమ్మిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారి కోసం,ఆ పార్టీ కోసం ఎన్నో రాజకీయ ఒత్తుడులు అవమానాలు కష్టాలను భరించారు. చివరికి తన నమ్ముకున్న నాయకుడి కోసం, సిద్ధాంతాల కోసం ఆ నాయకుడు వల్ల తన జాతికి మేలు జరుగుతుందని విశ్వసించి జగన్మోహన్ రెడ్డి కోసం తన పేరు చివర ముద్రగడ పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకున్న మహోన్నత వ్యక్తి ఆయన. ఆయన మృతి వైసిపి పార్టీకి,కాపు జాతికి రాష్ట్రానికి తీరని లోటు. ఆయన మృతికి వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతితెలియజేస్తూ వారిని ధైర్యంగా ఉండాలని, వారి వెంట కాపు జాతి, వైయస్సార్ పార్టీ,అభిమానులు ఉన్నారనిన మడగలం శ్రీనివాసులు తెలిపారు

# సీఎం చంద్రబాబు పర్యటనను దిగ్విజయం చేయండి





## - పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

## - ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో సన్నాహక సమావేశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లె పర్యటనను విజయవంతం చేయాలని,పార్టీ శ్రేణులంతా ఐక్యతతో కదలిరావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకులు పిలుపునిచ్చారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై బుధవారం బుగ్గ కాలువలోని ఎన్.వి.ఆర్ కళ్యాణమండపం నందు ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లె 120 ఏళ్ల నాటి కలలను నెరవేర్చిన మహోన్నత నాయకుడు చంద్రబాబు నాయుడు అని,ఆయనకు ఘనస్వాగతం పలకడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సభకు 8 వేల నుంచి 9 వేల మంది ప్రజలను సమీకరించాలని, ఇందుకు

నియోజకవర్గంలోని ప్రతి ఒక్క నాయకుడు కష్టపడాలని స్పష్టం చేశారు. పొన్నూటిపాళ్యం,కోళ్ళబైలు,చిప్పిలి, అంకిశెట్టిపల్లి,వేంపల్లి,చీకలబైలు తదితర సమీప గ్రామాల నుంచి భారీగా జన సమీకరణ చేయాలని ఆదేశించారు .నియోజకవర్గంలోని 55 పంచాయతీల నుంచి ఒక్కో పంచాయతీకి కనీసం వేయి మంది తరలిరావాలని,పార్టీ ద్వారా డైరెక్టర్ పదవులు,ఆలయ చైర్మన్ల పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కనీసం 100 మంది చొప్పున జనాన్ని తరలించాల్సిందేనని,ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తేల్చి చెప్పారు. సభకు వచ్చే జనం,నాయకుల పనితీరును పర్యవేక్షించేందుకు వేంపల్లి హైస్కూల్ తోపాటు పలు కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని,ఎవరెవరు ఎంతమందిని తెచ్చారో సీసీ కెమెరాల ద్వారా లెక్క తేలుతుందన్నారు. భవిష్యత్తులో సర్పంచ్,ఎంపిటీసీ, జెడ్పీటీసీ,కార్పొరేటర్ సీట్ల కేటాయింపులు ఈ పనితీరు ఆధారంగానే ఉంటాయని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా నియోజకవర్గంలో నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని నాయకులు తెలిపారు .రామసముద్రం మండలంలో రూ. 5 నుంచి 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను పరిశీలించామని,నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మదనపల్లెలో సుభిక్షమైన పరిపాలన అందిస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు మదనపల్లె అభివృద్ధి కోసం మరిన్ని నిధులు,మార్గదర్శకత్వం ఇచ్చేందుకు వస్తున్న తరుణంలో అందరూ పసుపు కండువాలతో తరలివచ్చి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాటకొండ గుర్రప్ప నాయుడు,నాదెళ్ల విద్యాసాగర్,ఆర్.జె. వెంకటేష్,పఠాన్ ఖాదర్ ఖాన్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,నాదెండ్ల అరుణ్ తేజ,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),గంగారపు రామ్మూర్తి నాయుడు, రాటకొండ మధుబాబు, ఎస్.ఎం.రఫీ,రెడ్డి షంషీర్,భావన ,రాటకొండ భారతి,రాధమ్మ,పులి మహాలక్ష్మి,బైగారి భారతి నాయుడు,మార్పురి నాగార్జున బాబు,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డి శేఖర్,బీదం గురునాథ్ యాదవ్,బాబు నాయుడు,జీవి నాయుడు,పూల మురళి,ఒంటికొండ వెంకటేష్,శ్యామలమ్మ ,హసీనా పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలు.. దంపతులు మృతి

## మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.. ప్రమాదాల కేంద్రంగా మారిన ఎన్‌హెచ్-716పై ప్రజల్లో ఆందోళన

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**





రేణిగుంట--కడప జాతీయ రహదారి (ఎన్‌హెచ్-716)పై పుల్లంపేట మండలంలోని మోడల్ స్కూల్ సమీపంలో అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పుల్లంపేట పోలీసుల వివరాల మేరకు, రాజంపేట మండలం గాలివారిపల్లి గ్రామానికి చెందిన స్వామిబత్తిన నారాయణ (52), లక్ష్మీదేవి (45) ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నారాయణ, లక్ష్మీదేవి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మరో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పుల్లంపేట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రమాదాలకు కేంద్రంగా ఎన్‌హెచ్-716కడప--తిరుపతి జాతీయ రహదారిపై పుల్లంపేట మండల పరిధిలోని రెడ్డిపల్లి చెరువు, అనంతంపల్లి, అప్పయ్యరాజుపేట, సీతారాంపేట బ్రిడ్జి, పుల్లంపేట వై జంక్షన్, ఉడుమువారిపల్లి, పుత్తనవారిపల్లి, మోడల్ స్కూల్, హెచ్‌డీసీ కాలనీ, అనంతయ్యగారిపల్లి గేట్ ప్రాంతాలు వరుస రోడ్డు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజుల వ్యవధిలోనే ఈ ప్రాంతాల్లో సుమారు 16 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా మోడల్ స్కూల్ సమీపంలో హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రక్షణ గేట్లు ఏర్పాటు చేసినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ ప్రమాదాల నివారణకు జాతీయ రహదారి అధికారులు, రవాణా శాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్లు, అదనపు హెచ్చరిక బోర్డులు, సీసీ కెమెరాలు, వేగ నియంత్రణ చర్యలు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర పోలీసు పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్‌హెచ్-716పై తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరో కుటుంబం రోడ్డు ప్రమాదంలో బలికాకముందే ప్రభుత్వం, జాతీయ రహదారి అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి






## మిట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ సూచనలు

## - ఘనంగా బి.టెక్ లేటరల్ ఎంట్రీ తరగతులు ప్రారంభం

**- మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బి.టెక్ లేటరల్ ఎంట్రీ (ద్వితీయ సంవత్సరం) విద్యార్థులకు బుధవారం తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమల్ బాషా,డైరెక్టర్--అడ్మిషన్స్ డాక్టర్ దీపాంకర్ రాయ్,మరియు వివిధ ఇంజినీరింగ్ విభాగాధిపతులు,విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న అత్యాధునిక ప్రయోగశాలలు,పరిశోధన కేంద్రాలు,డిజిటల్ లైబ్రరీ,ఇన్నోవేషన్ సెంటర్లు,ఇంక్యుబేషన్ సౌకర్యాలను సకాలంలో ఉపయోగించుకొని నూతన ఆవిష్కరణలు నాంది పలకాలని ఆయన అన్నారు .ఇంజనీరింగ్ విద్యలో ఏ టెక్నాలజీ అయిన రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని, వాటిని సకాలంలో విద్యార్థులు తెలుసుకో వాలన్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల సాధనకే పరిమితం కాకుండా పరిశోధన,ఆవిష్కరణలు ,స్టార్టప్‌ల స్థాపన, పారిశ్రామికవేత్తలుగా ఎదగడంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంలో వినూత్న ప్రాజెక్టులు చేపట్టి మల్టీడిసిప్లినరీ ప్రాజెక్టులపై పనిచేయడం ద్వారా సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చన్నారు. విద్యతోపాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు,సమస్య పరిష్కార సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్-ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎం.బాలాజీ,చరణ్ ,బాలాజీ దామోదరన్,అధ్యాపకులు ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు

ప్రజాసీమ

# కాపుల సంక్షేమానికి ముద్రగడ పద్మనాభం సేవలు అమోఘం

**- మదనపల్లె వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్**

**- ముద్రగడ మృతికి వైఎస్సార్సీపీ శ్రేణుల నివాళి**

మదనపల్లె (ప్రజా సీమ) :

కాపుల సంక్షేమం కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన నేత ముద్రగడ పద్మనాభం అని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.కాపు ఉద్యమనేత,మాజీ మంత్రి,వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం (73) గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.మదనపల్లె అవెన్యూ రోడ్డు వైయస్సార్ సిపి కార్యాలయంలో సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గంలోని వైయస్సార్సిపి కాపు,బలిజ,వైయస్సార్ సిపి నాయకులు పెద్ద సంఖ్యలో హజరై నివాళి అర్పించి ముద్రగడ పద్మనాభం చేసిన సేవలను కొని యాడారు.ఈ సందర్భంగా ఎస్.నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కాపు సంక్షేమానికి పాటు పడిన తాను తొలి తరం నాయకుడుగా పేరుగాంచరని అన్నారు.2016లో తుని వేదికగా కాపు ఐక్య గర్జన సభ జరిగిందని,ఈ సందర్భంగా అక్కడ చోటుచేసుకున్న రైలు దహనం ఘటన రాష్ట్రంలో సంచలనం కలిగించిందని గుర్తు చేశారు.ఎన్టీఆర్ మంత్రి వర్గంలో ఎక్సైజ్,రవాణా శాఖ మంత్రిగా పనిచేస్తూ ఆకస్మికంగా పదవికి రాజీనామా చేశారు.1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీతో కలిసి కత్తిపూడిలో బహిరంగ సభ పెట్టి ముద్రగడ కాంగ్రెస్ పార్టీలో చేరారు.1989లో ఆ పార్టీ తరపున గెలిచి మర్రి చెన్నారెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు.1994లో ప్రత్తిపాడు నుంచి బరిలో దిగి ఓటమి చవిచూశారు.1999లో తెదేపాలో చేరి కాకినాడ నుంచి లోక్‌సభకు పోటీచేసి విజయం సాధించారు.2024 ఎన్నికలకు ముందు వైకాపాలో చేరారు.ఆయన చిన్న కుమారుడు గిరిబాబు ప్రస్తుతం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కొనసాగుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జింకా వెంకటా చలపతి,తట్టి శ్రీనివాసులు రెడ్డి,ఆనంద పార్థసారథి,మహేష్ సర్పంచ్,నాగరాజ రెడ్డి,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),ఇర్ఫాన్ షేక్,పవన్,ఎన్.ఇర్ఫాన్‌ఖాన్,సలీమ్,వినుతా బాయి,శారదారెడ్డి,సుబ్బారెడ్డి,ఎస్.రమేష్,ఎన్.రామకృష్ణ,లక్ష్మీనారాయణ,ఫైరోజ్,బబ్లు,గానైట్ మహేశ్,మల్లి కార్జున రెడ్డి,నూరుల్లా,నాగమణి,కత్తి మంజు పాల్గొన్నారు.



# జి.ఓ. 396 రద్దు చేయాలని దస్తావేజు లేఖర్ల డిమాండ్

**జూలై 20 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్ సమ్మె**

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్ నెం.396ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ జీవో వల్ల రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పేరుతో కొత్త విధానం అమలులోకి రావడంతో దస్తావేజు లేఖర్ల ఉపాధికి తీవ్ర ముప్పు ఏర్పడిందని సంఘం పేర్కొంది.దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న డీడ్ రైటర్ల లైసెన్సులను పునరుద్ధరించి, వారి జీవనోపాధిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరింది. జి.ఓ.396ను ఉపసంహరించుకుని ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. తమ డిమాండ్ల సాధన కోసం జూలై 20 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్ సమ్మె నిర్వహించనున్నట్లు సంఘం ప్రకటించింది. జూలై 21 నుంచి 30 వరకు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, నిరసనలు చేపట్టి, జూలై 31న రాష్ట్రస్థాయి నిరసన సభలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపింది.ప్రభుత్వం వెంటనే స్పందించి దస్తావేజు లేఖర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో జయసింహ. జాకీర్ .వేణు. శ్రీధర్ శివరాశీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు సర్వం సిద్ధం

**- జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.చంద్రశేఖర్ వెల్లడి**

మదనపల్లె (ప్రజా సీమ) :

అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు అన్నమయ్య జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు అండర్-17 మరియు అండర్-23 బాలురు,బాలికలకు మొత్తం 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని మదనపల్లె,రాయచోటి,తంబళ్లపల్లె,పీలేరు,రాజంపేట,రైల్వేకోడూరు నియోజకవర్గ కేంద్రాల్లో జూలై 20 నుంచి 25 వరకు దశలవారీగా పోటీలు నిర్వహించనున్నారు.వాలీబాల్,బ్యాడ్మింటన్,చెస్,ఖోఖో,బాస్కెట్‌బాల్,హాకీ,ఆర్చరీ,వెయిట్‌లిఫ్టింగ్,అథ్లెటిక్స్,కబడ్డీ,యోగా,బాక్సింగ్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి.ప్రతి నియోజకవర్గానికి ఇన్‌చార్జిలను నియమించి,వారి సంప్రదింపు వివరాలను కూడా ప్రకటించినట్లు తెలిపారు.పోటీల నిర్వహణ కోసం ప్రతి నియోజకవర్గంలో సంబంధిత పీ.ఈ.టిలు,పీ.డిలను నియమించి,ఎస్.జి.ఎఫ్ కార్యదర్శులతో సమన్వయం చేస్తూ అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అలాగే జిల్లా విద్యాశాఖ సహకారంతో వేదిక పాఠశాలల్లో పాల్గొనే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించే ఏర్పాట్లు కూడా చేసినట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెల్లడించారు.




# పచ్చిరొట్టె ఎరువులతో భూసారాన్ని పెంచాలి రైతులకు జనుముల పంపిణీ మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట మండలంలోని దలవాయిపల్లి, కొమ్మలవారిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రవీణ్ క్షేత్ర పరిశీలన నిర్వహించి రైతులకు పచ్చిరొట్టె ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా రైతులకు పచ్చిరొట్టె ఎరువుల కోసం జనుములు పంపిణీ చేశారు. మండలానికి 30 క్వింటాళ్ల జనుములు మంజూరైనట్లు తెలిపారు. 10 కిలోల జనుముల బస్తా ధర రూ.1,540 కాగా, ప్రభుత్వం రూ.770 సబ్సిడీ అందిస్తోందని, రైతులు రూ.770 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని వివరించారు.ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి సబ్సిడీపై జనుములు పొందాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు



# సంక్షేమం అభివృద్ధి కూటమి పాలనతోనే సాధ్యం









**రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి బొమ్మల విజయ్**

**మండల బిజెపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం**

సిద్ధవటం (ప్రజా సీమ )

సిద్ధవటం, భాకరాపేట బెటాలియన్ సమీపాన పెద్దవంక పై ఉన్న అతి పురాతనమైన కాజ్వే పై తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉండడంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అధ్యక్షతన జనతా వారధి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడంతో కాజ్వే ఇరువైపులా ఇనుప రక్షణ కంచ ఏర్పాటు చేయడం జరిగిందని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ తెలిపారు మండలంలోని భాకరాపేట సమీపాన పెద్దవంక బ్రిడ్జిపై నూతనంగా నిర్మించిన ఐరన్ సేఫ్టీ గ్రిల్స్ ను బుధవారం బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్లగా పెద్దవంక బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరిగాయని ప్రమాదాలు అరికట్టేందుకు జనతా వారిది ద్వారా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లగా సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారన్నారు అభివృద్ధి సంక్షేమం రోడ్ల విస్తరణ పనులు రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు బిజెపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం మాట్లాడుతూ గత ఐదేళ్లలో గడిచిన పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోక ఎన్నో ప్రమాదాలు జరిగాయని ఇటీవలే ప్రజలు పెద్ద వంక బ్రిడ్జి సమస్య మా దృష్టికి తీసుకురావడంతో రాష్ట్ర నాయకుల సూచన మేరకు జిల్లా నాయకులు ఆదేశాలతో జనతా వారిది ద్వారా బ్రిడ్జి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి అక్కడ ఉన్నటువంటి ఆర్ అండ్ బి అధికారులకు తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించడంతో ప్రమాదాలు అరికట్టేందుకు బ్రిడ్జి ఇరువైపులా సేఫ్టీ గ్రీల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు, సుబ్ర మన్యం, బిజెపి సీనియర్ నేత కాకర్ల భాస్కర్ రెడ్డి, కోన ఖాసిం తదితర బిజెపి నేతలు పాల్గొన్నారు

# వెంకన్న సన్నిధికి పాదయాత్రగా వెళ్లిన టిడిపి నేతలు





సిద్ధవటం (ప్రజా సీమ)

బద్వేల్ టిడిపి ఇన్చార్జిగా మంచూరి సూర్యనారాయణ రెడ్డి నియామకంపై పాదయాత్రగా కాలినడకన నడుచుకుంటూ తిరుమల వెళ్లారు మండల కేంద్రమైన సిద్ధవటం లో బుధవారం అట్లూరు మండలం కుంభగిరి గ్రామస్తులు తిరుమలకు కాలినడకన నడుచుకుంటూ బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నేత పాల కొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ టిడిపి ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డి కి నియమించడంపై తమ మొక్కులు తీర్చుకోవడానికి అట్లూరు మండలం నుండి పాదయాత్రగా బయలుదేరి తిరుమలకు వెళ్తున్నామని కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకే రాష్ట్ర నాయకత్వం గుర్తించి ఇంచార్జ్ పదవి ఇచ్చారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో విజయం సాధిస్తుందని, రాబోయే ఐదేళ్లలో మరో మారు అధికారం తధ్యమన్నారు ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత టిడిపి నేతలు పాల్గొన్నారు

# సిద్ధవటంలో టిడిపి కార్యకర్తల సమావేశం

**స్టేట్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు**

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం టిడిపి ఆఫీసు నందు జరిగిన కార్యకర్తల మీటింగ్ కు హాజరైన ఏపీ స్టేట్ నూర్ భాషా అండ్ దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఈ సమావేశంలో ముఖ్యంగా మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగిందని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమణి రెడ్డి పార్లమెంటు టిడిపి కోఆర్డినేటర్ పెగడ హరిప్రసాద్ భాస్కర్ రెడ్డి పిచ్చిరెడ్డి శేఖర్ రెడ్డి మూలపల్లె సుబ్బారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సామా శ్రీనివాసరావు బొడిచర్ల శ్రీనివాసులు పార్ల రాంప్రసాద్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కంభం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి

రైల్వే కోడూరు - ప్రజా సీమ :



రైల్వే కోడూరు మండలం రాఘవరాజపురంనకు చెందిన వైసీపీ యువ నాయకులు కంభం శ్రీనివాసులు రెడ్డి జన్మదిన సందర్భంగా కంభంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్ప గుచ్చం అందచేశారు. కార్యక్రమంలో బై రెడ్డి అనిల్ రెడ్డి పాల్గొనారు.

ప్రజాసీమ

# చైతన్య సంస్థలో ఘనంగా ఎస్.ఎ మస్తాన్ పుట్టినరోజు వేడుకలు

## - చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు,టమోటా మార్కెట్ టిఎన్‌టీయూసీ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ మస్తాన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థలోని చిన్నారులకు మరియు బికేపల్లిలో గల ఆనంద వృద్ధాశ్రమంలోని అవ్వ,తాతలకు పోషక విలువలతో కూడిన అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేసే టీఎన్‌టీయూసీ గౌరవ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్ఏ మస్తాన్ జన్మదినం సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులు,వృద్ధులకు అన్న దాన వితరణ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనమని కొనియాడారు.భవిష్యత్తులో రాజకీయంగా ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది చిన్నారులు,వృద్ధులు ఎస్.ఏ మస్తాన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




# మోదీ ప్రతిభ పురస్కార్ కు విద్యార్థుల ఎంపిక

**ఓబులవారిపల్లి,(ప్రజా సీమ)**

తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం సంజీవపురం దగ్గర ఉన్న గురుకుల పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మోదీ ప్రతిభ పురస్కార్ -2026 గాను రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సూచనలు మేరకు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతుల నుంచి మొదటి,రెండు స్థానాల్లో అత్యధిక మార్కులు సంపాదించిన పిల్లల వివరాలను సేకరించవలసినదిగా ఆదేశించడమైనది. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం సంజీవపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎస్సీ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జి మొగరాజు రమణయ్య మరియు రాష్ట్ర ఎస్సీ అధికారం ప్రతినిధి మరియు జిల్లా కన్వీనర్ ఈటమాపురం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పిల్లల వివరములను సేకరించడమైనది. ఇందులో రాజంపేట మండల టౌన్ అధ్యక్షులు వి.వి. రమణ, బిజెపి నాయకులు నరేష్ మరియు సీనియర్ నాయకులు బి.సుందరు, కోడూరు ఎస్సీ మోర్చా మండల నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడమైనది.



# పెనగలూరు మండల టీడీపీ కార్యాలయం నందు మండల సమావేశం

**పెనగలూరు (ప్రజాసీమా ):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సారథ్యంలో ప్రతి నెల రెండవ బుధవారం నిర్వహించే తెలుగుదేశం పార్టీ సమావేశం పెనగలూరు మండల టిడిపి కార్యాలయం నందు బుధవారం సాయంత్రం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సమావేశంలో , పంచాయతీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కోరారు ఈ కార్యక్రమంలో కాకర్ల వారి పల్లి జయరామయ్య నాయుడు, ప్రసన్న, పాలూరు సుధా, కొల మురళి,తాటిపోయిన ధన, తుమ్మల రమణయ్య, కత్తి సుబ్బరాయుడు, కాకి శ్రీరాం, తోటా పిచ్చయ్య, శ్రీరామ్ సుబ్బయ్య మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# చిప్పిలి సమ్మర్ స్టోరేజీని సత్వరమే పూర్తి చేయాలి

- బిటి కళాశాల యూనివర్సిటీ హామీని నిలబెట్టుకోవాలి
- జిల్లా అభివృద్ధికి వెయ్యికోట్లు నిధులు కేటాయించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్ డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యవర్గ సమావేశం బుధవారం ఎస్టియు కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి.మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 18వ తేదీన మదనపల్లి పర్యటన రావడం జరుగుతుందని,ఎన్నికల సందర్భంగా ఈ జిల్లాకి అనేక హామీలు ఇచ్చారని,కానీ ప్రభుత్వం ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఈ జిల్లా వెనుకబడిన ప్రాంతమని,ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని,కడప - బెంగుళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని,బిటి కళాశాల యూనివర్సిటీ చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని,మదనపపల్లి పరిసర ప్రాంతాల్లో టమోటా ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కేంద్రం ఏర్పాటు అయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని,కూటమి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ జీవన్ తీసుకొచ్చిందని,కానీ జీఓ అమలు చేయలేదన్నారు.మదనపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే.మురళి మాట్లాడుతూ మదనపల్లి పరిసర ప్రాంతాల్లో నీటిసమస్య భారీగా



పెరిగిందని,పట్టణంలో అటు గ్రామాల్లో వేల రూపాయలు ఖర్చుపెట్టి నీరుకొని తాగే పరిస్థితి ఏర్పడిందని,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు,రైతులకు వ్యవసాయ సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు త్రాగునీరు అందించాలని,హంద్రీ-నీవా నీటిని ఈ నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటికీ అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు మాధవ్ రెడ్డి,శేఖర్,తిరుమల,విజయం భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో నిత్యకృషీవలుడు కొత్తపల్లె మహేష్ బాబు





**మదనపల్లె (ప్రజా సీమ):**

వైకాపా సీనియర్ నాయకుడు,మండల జనరల్ సెక్రటరీ కొత్తపల్లి మహేష్ బాబు జన్మదిన వేడుకలు బుధవారం మదనపల్లెలోని వైకాపా పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి వైకాపా పార్టీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరుకాగా పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కొత్తపల్లి మహేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతం నాయకులతో కలిసి కార్యకర్తలు,ప్రజలకు అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా మహేష్ బాబుకు పూలమాలలు వేసి,శాలువాతో సత్కరించి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలుపగా పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ కొత్తపల్లి మహేష్ బాబు పార్టీ ఆవిర్భావం నుంచి వైకాపా బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ అంకితభావం కలిగిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ,గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు విశేషంగా శ్రమిస్తున్నారని ప్రశంసించారు.రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు .జగన్ 2.0 ప్రభుత్వంలో పార్టీ కోసం నిజాయితీగా శ్రమించిన కార్యకర్తలకు,నాయకులకు తగిన గుర్తింపు,పదవులు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కొత్తపల్లి మహేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల అధ్యక్షులకు విలువ లేదా?





## కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం ఎక్కడ

## మండలంలో జరిగే కార్యక్రమాలకు కూడా మండల అధ్యక్షులు పిలుపు ఉండదా

## చిట్వేలి టిడిపి మండల అధ్యక్షుడు నాగార్జున నాయుడు,

**చిట్వేలి,ప్రజా సీమ;**

టిడిపి మండలాధ్యక్షుడు అంటే కనీస గౌరవం లేదని, మండలాల్లో జరిగే కార్యక్రమాలకు కూడా కనీస పిలుపు లేదని, నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలలో కనీసం ప్రోటోకాల్ కూడా ఉండడం లేదని చిట్వేలు టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నేను వ్యక్తులపై విమర్శలు చేయడానికి కాదనీ, తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడిన నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగాలని, పార్టీ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఈ సమావేశంలో మాట్లాడుతున్నానని, చిట్వేల్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ఏడు నెలలు పూర్తయ్యాయనీ, అయినప్పటికీ నియోజకవర్గ స్థాయిలో ఇప్పటి వరకు మండల అధ్యక్షుడిగా అధికారికంగా పరిచయం చేసే సమావేశం నిర్వహించలేదనీ, పార్టీ సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ముఖ్యమైన నిర్ణయాలు వంటి అనేక సందర్భాల్లో మండల అధ్యక్షుడిని సంప్రదించడం లేదనీ, పార్టీ రాజ్యాంగం ప్రకారం రావాల్సిన గౌరవం, ప్రోటోకాల్, బాధ్యతలు అమలు కావడం లేదనే బాధ కార్యకర్తల్లో ఉందనీ,బి ఎల్ ఏ నియామకాల వంటి కీలక అంశాల్లో కూడా స్థానిక పార్టీ నాయకత్వాన్ని సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక పరిస్థితులు తెలిసిన మండల అధ్యక్షుడు, నాయకుల అభిప్రాయాలను తీసుకుని పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో కూడా పార్టీ జెండాను మోసిన సీనియర్ నాయకులు, నిజమైన కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం, అవకాశాలు కల్పించాలనీ, అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా పారదర్శకత పాటిస్తూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సమాన అవకాశాలు ఇవ్వాలన్నారు.చిట్వేలి మండలంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు కూడా మండల అధ్యక్షుడిగా నన్ను ఆహ్వానించలేదనీ, అలాగే వి బి జి రామ్ జి కార్యక్రమంలో కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వలేదనీ, విఐపి పాసుల పంపిణీ వంటి విషయాల్లో కూడా మండల అధ్యక్షుడిని సంప్రదించకపోవడం కార్యకర్తల్లో నిరాశ కలిగించిందన్నారు.మా మండలంలో ఏర్పాటు చేస్తున్న కొన్ని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ నేత నారా లోకేష్ పేర్లు కనిపించడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి చేసిన కృషికి కూడా స్థానికంగా తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.మేము పార్టీ సమస్యలను ప్రస్తావిస్తున్నప్పుడు వాటిని కుల రాజకీయాలతో ముడిపెట్టడం సరైంది కాదనీ, మా ఉద్దేశం ఒక్కటే---పార్టీ బలోపేతం కావాలి, కార్యకర్తలకు న్యాయం జరగాలి. ఈ సమస్యలన్నింటినీ జిల్లా పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కి, రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ దామచర్ల సత్య కి పలుమార్లు తెలియజేశామన్నారు. అయినప్పటికీ తగిన పరిష్కారం లభించకపోవడంతో గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్తామన్నారు.మండల అధ్యక్షుడికి తగిన గౌరవం, ప్రోటోకాల్ కల్పించాలనీ, పార్టీ కార్యక్రమాలు, ముఖ్యమైన నిర్ణయాల్లో మండల అధ్యక్షుడిని భాగస్వామ్యం చేయాలనీ. బి ఎల్ ఎ నియామకాలలో స్థానిక నాయకత్వాన్ని సంప్రదించాలనీ, సీనియర్ నాయకులు, నిజమైన కార్యకర్తలకు న్యాయం చేయాలనీ, అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పారదర్శకత పాటించాలనీ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలు, ప్రచారంలో రాష్ట్ర నాయకత్వానికి తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. మా పోరాటం వ్యక్తులపై కాదు అని, పార్టీ వ్యవస్థను బలోపేతం చేయడానికే అని, పదవుల కోసం కాదనీ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరగాలన్నదే మా విజ్ఞప్తి అని ఆయన తెలియజేశారు.

ప్రజాసీమ

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి శ్రీనివాసరావు అవిరాళ కృషి

- ఎన్ఎంయు కడప జోనల్ అధ్యక్షులు వినోద్ బాబు ప్రశంసలు
- మదనపల్లెలో ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు కోసం ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాస రావు నిర్విరామ కృషి చేస్తున్నారని కడప జోనల్ అధ్యక్షుడు పాల్ వినోద్ బాబు పేర్కొన్నారు.బుధవారం శ్రీనివాస రావు పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలు నడుమ ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,అమ్మచెరువుమిట్ట వెలుగు సంస్థలో వికలాంగులు,వృద్ధులకు అన్నదానం,మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నాదెళ్ల విద్యాసాగర్,టు డిపో అధ్యక్షుడు జోలపాళ్యం దేవేంద్ర చిన్నిలతో కలిసి కేక్ కట్ చేసి శ్రీనివాసరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ బాబు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం,వారి హక్కుల సాధన కోసం శ్రీనివాసరావు రాజీలేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు.కార్మికులకు ఏ ఆపద వచ్చిన ఆదుకునే మనస్తత్వం కలిగిన నేత అని ప్రశంసించారు.ఆయన సారధ్యంలో ఎన్ఎంయు బలమైన యూనియన్ గా అవతరించిందన్నారు.కార్మికుల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తున్న శ్రీనివాసరావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ పి.మునికృష్ణయ్య,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎన్.మహేశ్వరీ,ఒకటవ డిపో సెక్రెటరీ సి.రెడ్డెప్ప,ఏపీఎస్జీవో జేఏసీ కో చైర్మన్,ప్రచార కార్యదర్శి బి.చలపతి,పీలేరు డిపో సెక్రటరీ ఆదినారాయణ,రాయచోటి డిపో సెక్రటరీ డి.విజయ్ కుమార్,పుంగనూరు డిపో చైర్మన్ ఎస్.కరీముల్లా,అధ్యక్షులు మునాఫ్ వివిధ డిపోల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.





# 18వ తేదిన ఆంధ్ర హాస్పిటల్స్, మహేష్ బాబు ఫౌండేషన్ వారి వైద్య శిబిరం

**నరసరావుపేట జూలై 15 ప్రజా సీమ**

: ఆంధ్ర హాస్పిటల్స్ మరియు మహేష్ బాబు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లల గుండె ఆపరేషన్లకు సంబంధించిన వైద్యశిబిరం పల్నాడు జిల్లా కేంద్రం అయిన నరసరావుపేట పట్టణంలో మొదటిసారిగా ఈ నెల 18 వ తేదీ శనివారం ఉదయం నిర్వహించనున్నామని కృష్ణ సీనియర్ అభిమాని ఫరూక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ లింగస్వామి పాల్గొని అవసరమైన వారికి గుండె పరీక్షలు నిర్వహిస్తారు. కేవలం ఈ ఒక్కసారి మాత్రమే కాకుండా ప్రతినెల మూడో శుక్రవారం రోజున స్థానిక పల్నాడు రోడ్ లో ఉన్న నాగసరపు రామారావు కాంప్లెక్స్ వెనక సందులో ఉన్న శ్రీ త్రికోటేశ్వర స్కాన్ సెంటర్ నందు వైద్య శిబిరం నిర్వ హిస్తారని తెలిపారు. కావున అప్పుడే పుట్టిన పిల్లల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లల వరకు గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారు సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఫారూఖ్ బాబు మరియు అభిమాన సంఘం సభ్యులు నబీబాజీ, నాగేశ్వరరావు, థామస్, పిచ్చి బాబు, మస్తాన్ రావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.








# ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఏపీ మోడల్ స్కూల్

**పుల్లంపేట, ప్రజా సీమ:**

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారుపోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు తో పాటు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐటీ, ఆటోమొబైల్ తదితర ట్రేడ్లకు చెందిన విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలతో పాటు క్రమశిక్షణ, అంకితభావం కూడా అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వీ.టి. గంగా చైతన్య సిబ్బంది పాల్గొన్నారు



# కీళ్లవాతం బాధితులకు నిపుణుల వైద్య సేవలు

**ప్రొద్దుటూరు, జూలై 15, (ప్రజా సీమ) :**

స్థానిక హోమస్ పేటలోని శ్రీ సాయి దయగ్నోస్టిక్ సెంటర్‌లో బుధవారం కర్నూలు మెడికవర్ హాస్పిటల్ రుమటాలజిస్ట్ డాక్టర్ సృజన క్యాబిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల మూడో బుధవారం ఇక్కడ రుమటాలజీ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కీళ్లవాతం, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎస్ఎల్ఈ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే అదుపులో ఉంచవచ్చని చెప్పారు. సుదూర ప్రాంతాలకు వెళ్లలేని రోగులకు స్థానికంగా నిపుణుల సేవలు అందించడం లక్ష్యమన్నారు. అలాగే మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ విశ్వకుమార్ ప్రతి నెల రెండో బుధవారం వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉజ్వల భవిష్యత్తు

- ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ మల్లీశ్వరి సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని చంద్రా కాలనీ నందు గల ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో బుధవారం ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నైపుణ్య విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ మల్లీశ్వరి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతోపాటు స్వయం ఉపాధికి కూడా బాటలు పడతాయని తెలిపారు.విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం వొకేషనల్ ఉపాధ్యాయులు ఎన్.మాలవిక స్వాతి,టి.జయనందిని విద్యార్థులకు ప్రపంచ నైపుణ్య దినోత్సవం యొక్క ఉద్దేశ్యం,నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యత మరియు వృత్తి విద్య వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నైపుణ్యాభివృద్ధిపై తమ ఆసక్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.



# ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

## డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావును

**కరీంనగర్ జూలై 15 ప్రజా సీమ**

కరీంనగర్ సెంట్రల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును కలిసి సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. పెరుగుతున్న అద్దె భారం కారణంగా సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కార్మిక సంఘాల కోసం 'కార్మిక భవన్' నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు కార్మికుల ఈపీఎఫ్,ఈఎస్ఐ తదితర సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దువ్వాసి రాజబాబు, ఉపాధ్యక్షుడు కయ్యం పాపయ్య, ప్రధాన కార్యదర్శి బషీర్ మహమ్మద్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఏటీఎం నకిలీ కార్డుల మోసగాడి అరెస్ట్

**ప్రొద్దుటూరు, జులై 15, (ప్రజా సీమ):**

ఏటీఎం కేంద్రాల వద్ద వృద్ధులు, అమాయకులను లక్ష్యంగా చేసుకుని నకిలీ ఏటీఎం కార్డులతో నగదు కాజేస్తున్న వ్యక్తిని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. బుధవారం రాత్రి ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కృష్ణాపురానికి చెందిన దండనగారి సిద్దేష్ అలియాస్ సిద్దు బ్యాంకు సిబ్బందిలా నటించి బాధితుల ఏటీఎం కార్డులు మార్చి ఖాతాల్లోని నగదును కాజేసేవాడని చెప్పారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు దిన్నెపాటి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, వాసవి సర్కిల్ వద్ద నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.50 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్, ఆరు నకిలీ ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దని ఏఎస్పీ సూచించారు.



# టిప్పర్ బ్యాటరీల చోరీ కేసు ఛేదన- ముగ్గురు నిందితులు అరెస్ట్, రెండు బ్యాటరీలు స్వాధీనం.

**రైల్వే కోడూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి.**

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )తిరుపతి జిల్లా కోడూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బ్యాటరీల చోరీ కేసును రైల్వే కోడూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు.బుధవారం నాడు అనగా 15 న ఉదయం 08.30 గంటలకు శ్రీ చౌడేశ్వరి ధాబా సమీపంలో నిందితులు మెండ్రగుట్టి దుర్గాప్రసాద్ (22), మెండ్రగుట్టి శివకృష్ణ (19), రాగల శివకుమార్ (33) లను అరెస్ట్ చేశారు. వారి నుండి రూ.20,000 విలువైన రెండు టిప్పర్ బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మిగిలిన చోరీ సొత్తు స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.



# భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ప్రజా సీమ**

జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. బు ధవారం మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన కల్పించాలని, విద్యా ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో ఎల్లప్పుడూ నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడీ సోమేశ్వర్, జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యా యులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యా యురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# పతకాలు సాధించడం పోలీస్ స్టేషన్ కు గర్వకారణం.

ప్రజా సీమ

కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో పనిచేసే కూరపాటి శ్రీలత పోలీస్ క్రీడల్లో రాణిస్తూ కమాన్ పూర్ పోలీస్ స్టేషన్కు పేరు తేవడం మన స్టేషన్కు గర్వకారణమని కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం కూరపాటి శ్రీలతను ఎస్సై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గతంలో హర్యానా రాష్ట్రంలో జరిగిన నేషనల్ స్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో పతకాలు సాధించడం జరిగిందని అన్నారు. ఇటీవల మల్కాజ్గిరి లో జరిగిన తెలంగాణ స్థాయి పోలీస్ మీట్ స్పోర్ట్స్ లో కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించడం జరిగిందని ఆమె మరిన్ని క్రీడల్లో రాణించి కాళేశ్వరం జోన్ రామగుండం పోలీస్ కమిషనరేట్కు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు.




# గ్రామాభివృద్ధికి పాటుపడదాం.

ప్రజా సీమ

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరం పాటు పడదామని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరో వార్డులో ఉపాధి హామీ పథకం లో 5 లక్షలు మంజూరు కాగా ఆకుల శంకర్ ఇంటి నుండి మత్స్య స్వామి ఇంటి వరకు అట్టిసీసీ రోడ్డు పనులను సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబిలి రాజేందర్, వార్డు సభ్యులు పిడుగు ఎల్ఐసి సది, గాదెలతా, వడ్లకొండ వసంత, గరిగంటి కృష్ణ, గరిగంటి పద్మ, గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్, కారోబా రాచకొండ భీమరాజు, నాయకులు వడ్లకొండ శంకర్ గారి ఆంటీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మగూడెం భూములు ప్రజలకే చెందాలి.

**ప్రజల అదినంలో ఉన్న భూములు ఎవరు కొన్న ప్రజలకు పంచుతం.**

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పూల్ సింగ్ నాయక్.**

ప్రజా సీమ :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని మహాముత్తారం మండలం నిమ్మగూడెంలోని గిరిజన, హరిజన బలహీన వర్గాలకు చెందిన వందల ఎకరాల భూములను వెలుమ దొరలు మైదాన ప్రాంత గిరిజనేతరులు పట్టాల పేరుతో స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని అట్టి భూములను గిరిజనేతరులు అమ్మాలని చూస్తున్నారని ఈ భూమిని ఎవరు కొన్న ఆర్థికంగా నష్టపోవద్దని, అజ్మీరా పూల్ సింగ్ నాయక్ సూచించారు. 1953-56 సంవత్సరాల నుండి నిమ్మగూడెం గ్రామానికి చెందిన రైతులు సాగు చేసుకుంటున్నారని, రెవిన్యూశాఖ ముఖ సర్వే చేసి నిర్ధారణ చేసిందని, కాస్ట్ కాలంలో నిమ్మగూడెం రైతులే ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం కాస్తు కాలాన్ని తీసివేయడంతో నిజామాబాద్ కు చెందిన ముక్తేదారులు కల్వకుంట్ల కవిత బంధువులైన వెలమ దొరలు నాటి కలెక్టర్ అమాయ్ కుమార్ చొరవతో వాల శ్రీనివాసరావు, వాల చక్రధర్ రావు, వాల అన్నపూర్ణ బాయ్, వాల వెంకటేశ్వరరావు, అజం నగర్ కు చెందిన కందుల శంకరయ్య, కందుల రాజేశ్వరి, కందుల బానమ్మ, పట్టాకాలంలో వచ్చి ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారని, అట్టి భూమి నిమ్మగూడెం ప్రజల చేతిలో సాగులో ఉందని ఇట్టి భూమిని వదులుకునేది లేదని వివరించారు. జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీకా కిరణ్ మాట్లాడుతూ నాడు విప్లవ పార్టీ పేద ప్రజలకు పంపిణీ చేసిన భూమిలో మక్కేదారులు చొరబడుతున్నారని ప్రజల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ప్రజల పక్షాన భూ పోరాటం చేసిన నిమ్మగూడెం గ్రామవాసులు 18 మంది కేసులపాలయ్యారని, పట్టణ ప్రాంతానికి చెందిన ముగ్గురు బ్రోకర్లు ప్రజలకు డబ్బు ఆశ చూపి మీ భూములను కొంటామని, కపట నాటకానికి తీరలేపారని వారు ఎన్ని వేషాలు వేసిన ప్రజాసంఘాలు భూ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని కిరణ్ హెచ్చరించారు. ఈ భూమిని ఎవరు కొన్న తిరిగి ప్రజలకే పంచుతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కుల సంఘుల యాక్షన్ కమిటీ జిల్లా కో ఆర్డినేటర్ రామగిరి రాజు, లింగమల్ల సడవలి రావు. రాజబాపు, మండల చైర్మన్ ముక్కెర వెంకట స్వామి పాల్గొన్నారు.



# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి.

ప్రజా సీమ .

ఆన్లైన్ మోసాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని షీ టీ ఇంచార్జ్ స్నేహలత అన్నారు. రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, రామగుండం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో జరిగే ఉపాధ్యాయుల ట్రైనింగ్ లొ షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ఎలా ఉండాలి, పోస్కో యాక్ట్ గురించి తెలిపారు. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్సురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక పాల్గొన్నారు.



# రీ బర్త్ షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం.

ప్రజా సీమ

రామగిరి మండలం సుందిళ్ల దేవాలయం వద్ద రిబర్త్ షూటింగ్ బుధవారం ప్రారంభమైంది. అవయవ దానం ప్రధాన ఇతివృత్తంగా "రీ బర్త్ "టెలీ ఫిలిం సుందిల్ల శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రాంబోత్సవ కార్యక్రమం లో "రీ బర్త్ "ఫిలిం ఫైల్ ఆవిష్కరించిన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు... అవయవ శరీర దాన ఆశయాన్ని ఫిలిం ద్వారా సమాజానికి అందిస్తున్న డైరెక్టర్ ప్రసాద్,హీరో వేముల అశోక్, హీరోయిన్ శ్రీలతకు ధన్యవాదాలు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.. ఈ రోజు పెద్దపల్లి జిల్లాలోని, రామగిరి మండలం,సుందిల్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో , గోదావరిఖని ప్రాంతం అమేజింగ్ స్టార్ వేముల అశోక్, హీరోయిన్ శ్రీలత నటిస్తూ,డైరెక్టర్ ప్రసాద్ పర్యవేక్షణ చేస్తున్న" రీ బర్త్" మరు జన్మ ఉన్నదో లేదో... అవయవ దానం ప్రధాన ఇతివృత్తంగా ఉన్న టెలీ ఫిలింను ఆలయ ప్రధాన పూజారి క్లాప్ కొట్టారు. "రీ బర్త్ "ఫిలిం కథ ఫైల్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సుందిళ్ళ గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సదానందం సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషిని మరియు ఈ అంశంపై సినిమా తీస్తున్న హీరో వేముల అశోక్ వారి బృందాన్ని కొనియాడుతూ అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ సినిమాను నాలుగు భాషల్లో తీస్తున్నామని, వచ్చే నెలలో సినిమా రిలీజ్ చేయాలని చూస్తున్నామని తెలిపారు. ఈ ఫిలిం ప్రారంభ కార్యక్రమంలో నటీనటులు ,సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రతినిధులు కొండా సమ్మయ్య, సుధాకర్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎన్ టి పి సి ఈఎస్ఐ లో మందుల కొరత తీర్చాలి.

ప్రజా సీమ .

ఎన్ టి పి సి లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలని జాయింట్ డైరెక్టరే (ఈ ఎస్ ఐ ) వరంగల్ వినతి పత్రం ఎన్టిపిసి జేఏసీ నాయకులు అందజేశారు. ఈఎస్ఐ ఎన్టీపిసి డిస్పెన్సరీ లో అసౌకర్యాల ఉన్నాయని పేర్కొన్నారు. ఇక్కడ డాక్టర్ కూడా సమయానికి రాకుండా వారానికి రెండు రోజులు వస్తూ ఐపి రోగులను పరీక్షలు జరుపుతున్నాడని ఆయన సమయానికి రాక ఇబ్బంది పెడుతూ వాళ్లకు ఏ మెడిసిన్స్ ఇస్తున్నారు ఎలా ఇస్తున్నారు తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు, ఇక్కడ ఒక రెగ్యులర్ డాక్టర్ని నియమించాలి అని పేర్కొన్నారు. ఐదుగురు (5) స్టాఫ్ తోని,డిప్యూటేషన్ తో కొంత మందిని పెట్టి ఇంత పెద్ద డిస్పెన్సరీ అని నడుపుతా ఉన్నారు అని పేర్కొన్నారు. మరియు ఔట్సోర్సింగ్ వాళ్ళతోనే నడుపుతు సరైన వైద్యం అందలేదని తెలిపారు. , అక్కడి స్టాఫ్ కు పని లేదు, అక్కడి నుండి ఆ స్టాఫ్ ను ఇక్కడికి ట్రాన్సఫర్ చేసినట్లయితే ఇక్కడి డిస్పెన్సరిని చాలాబాగా రన్ చేయొచ్చు ఎన్ టి పి సి డిస్పన్సర్ కి 40,000 వేల పై చిలుకు ఐ పి ఎల్ లు మరియు దాదాపుగా వారి కుటుంబసభ్యులు కలిపితే దాదాపు 2,00,000 లక్షల సభ్యులు కలిగిన అతి పెద్ద డిస్పన్సరీ ఇది. ఇక్కడి డిస్పెన్సరీలో తగిన స్టాఫ్ ని సమాకూర్చాలి మరియు దీర్ఘకాలిక రోగులకు వారి మెడిసిన్ అయిపోయే లోపు మెడిసిన్ ఇవ్వాలి అని పేర్కొన్నారు. వెంటనే ఎన్ టి పి సి ఈ ఎస్ ఐ ఆస్పత్రిలో తగిన సౌకర్యాలు కల్పించాలని జేఏసీ నాయకులు కోరారు.



# సర్‌ను నిర్లక్ష్యం చేస్తే ఓటు కోల్పోయే ప్రమాదం: బండి సంజయ్

ప్రజా సీమ

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటును ధ్రువీకరించుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని చైతన్యపురం సాధన స్కూల్‌లో బీఎల్ఓకు ఎన్యుమరేషన్ ఫారమ్‌ను స్వయంగా సమర్పించి, సర్ ప్రక్రియ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, ముఖ్యంగా యువత తమ కుటుంబ సభ్యుల ఓట్లు కూడా జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దని, సర్ ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణకు ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే సర్ పేరుతో కొన్నిచోట్ల హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, హిందువులు అప్రమత్తంగా ఉండి సర్ ప్రక్రియలో పాల్గొనాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.





# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి జిల్లా కలెక్టర్ కె. హరిత

ప్రజా సీమ

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన, పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. బుధవారం పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంటగది, లెక్కల గది, సైన్స్ ప్రయోగశాలలను సందర్శించి విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న ఇంకుడు గుంత పనులను వేగంగా పూర్తి చేయాలని, ఖాళీ స్థలాన్ని చదును చేసి విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. తరచుగా రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, ఆసక్తి కలిగేలా పాఠాలు బోధించాలని, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. వర్షాకాలం కావడంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.





Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma